నేడు డయల్ యువర్ కలెక్టర్

ప్రజాశక్తి-కాకినాడ

సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెంబర్ 18004253077కు ఫోన్ చేసి జిల్లా కలెక్టర్‌కు తెలియజేయవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా జిల్లా స్థాయి స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకార కార్యక్రమం యథాతథంగా ఉదయం 10.30 గంటల నుంచి జరుగుతుందని అర్జీదారులు, జిల్లా అధికారులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు.

జోరుగా తాగునీటి వ్యాపారం

- నిబంధనలు పాటించని నిర్వాహకులు
- కనీస ప్రమాణాలు పాటించని వైనం
- పర్యవేక్షణ గాలికొదిలేసిన అధికారులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

మండు వేసవిని దృష్టిలో ఉంచుకుని సంపాదనే ధ్యేయంగా కొందరు తాగునీటి వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు. నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి కనీస ప్రమాణాలను కూడా పాటించడం లేదు. దాహం వేసి వాటర్ బాటిల్ లేదా ప్యాకెట్ కొనుగోలు చేసి తాగిన తర్వాత అది స్వచ్ఛ నీరా కాదా అన్నది తేల్చుకోలేకపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ఇళ్ల వద్ద రోజుకి రూ.20 నుంచి 30 వెచ్చించి కొనుగోలు చేస్తున్న నీటిదీ అదే పరిస్థితి. నిబంధనలు పాటిస్తున్నారా.. గుర్తింపు ఉన్న ప్లాంట్ అవునా కదా అనేది స్పష్టత లేకుండా పోతోంది. విచ్చలవిడిగా వీధి వీధినా వెలసిన నీటి వ్యాపార ప్లాంట్లపై అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగానే ఉంటోంది. దీంతో జిల్లా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు.

60 శాతం ప్రజలు ఆర్‌ఒ ప్లాంట్లపైనే

జిల్లాలో రక్షిత తాగునీటి పథకం కుళాయిల ద్వారా పలు ప్రాంతాల్లో సురక్షితమైన తాగునీరు రాకపోవడంతో 60 శాతం మందికి పైనే ఆర్‌ఒ ప్లాంట్ల నీటిపైనే ఆధారపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్లాంట్ల వద్దకు వెళ్లి రూ.10 నుంచి రూ.30 వరకూ వెచ్చించి తాగునీరు కొని తెచ్చుకుంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్, కార్పొరేషన్ కుళాయిల ద్వారా కాక 70 శాతం మంది బయట తాగునీటి పైనే ఆధార పడుతున్నారు. దీంతో అనేక ప్రాంతాల్లో అనుమతులు లేని ఆర్‌ఒ ప్లాంట్లు నీటి వ్యాపారం యథేచ్ఛగా సాగిస్తున్నాయి. కాకినాడ సిటీలో రమణయ్యపేట, అశోక్ నగర్, జగన్నాథపురం వంటి ప్రాంతాల్లో బిఎస్‌ఐ గుర్తింపు లేకుండానే కొన్ని ప్లాంట్లు వ్యాపారం చేస్తున్నాయి. తుని, కోటనందూరు, రౌతులపూడి, తొండంగి గొల్లప్రోలు, పిఠాపురం, సామర్లకోట, పెద్దాపురం, కాకినాడ రూరల్, కరప, కాజులూరు మండలాల్లో సైతం పదుల సంఖ్యలో నిబంధనలకు విరుద్ధంగా నీటి వ్యాపారం జరుగుతోంది. కాకినాడ జిల్లాలో మాత్రం 27 వరకు అనధికార వాటర్ ప్లాంట్లను గుర్తించామని అధికారులు చెబుతున్నారు. ఇవన్నీ కనీస ప్రమాణాలకు పాతర వేసి పెద్ద ఎత్తున నీటి వ్యాపారం చేస్తున్నాయి. ఆయా ప్రాంతాలకు చెందిన స్థానిక అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనై వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు.

ఇవీ నిబంధనలు

నిబంధనల ప్రకారం భారతీయ ప్రమాణాల బ్యూరో (బిఐఎస్) గుర్తింపు ఉన్న సంస్థలే ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లను నడపాలి. కెమికల్, మైక్రో బయోలాజికల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలి. ప్రతి రోజూ నీటి నాణ్యతను పరీక్షించి, నెలకు ఒకసారి గుర్తింపు ఉన్న ల్యాబ్‌లలో పరీక్షలు చేయించాలి. ఆయా నివేదికలను బిఐఎస్‌కు పంపి, ఏడాదికి ఒకసారి రెన్యువల్ చేయించు కోవాలి. కానీ జిల్లాలో అనేక ప్రాంతాల్లో లూజు తాగునీటి వ్యాపారం ఎక్కువగా జరుగుతోంది. కొన్ని సేవ పేర్లతో, మరికొన్ని వ్యాపారం పేరుతో నామ మాత్రపు సొమ్ములు వసూలు చేస్తున్నామంటూ వ్యాపారం సాగిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో పలువురు గృహ అవసర కుళాయి కలెక్షన్ తీసుకుని 20 లీటర్ల గల టిన్నులలో నీళ్లను నింపి వ్యాపారం చేస్తున్నారు. ఎలాంటి పరీక్షలు చేయకుండానే బోర్ల ద్వారా వచ్చే నీటిని నింపి ప్రజలకు విక్రయిస్తున్నారు. దీంతో అనేకమంది అనారోగ్యాల పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఎండలు మండుతున్న వేళ సురక్షితమైన తాగునీటిని సేవించకపోతే అనారోగ్యాలను కొనితెచ్చుకున్నట్టే అని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

దళిత రక్షణ యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో జులైలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త దళిత రక్షణ యాత్రను జయప్రదం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి పిలుపు ఇచ్చారు. కెవిపిఎస్ కాకినాడ జిల్లా మొదటి మహాసభలు జూన్ 10, 11 తేదీల్లో కాకినాడలో విజయవంతంగా జరిగాయి. ఈ సభల్లో ముఖ్యఅతిథిగా మాల్యాద్రి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో రోజు రోజుకూ దళితులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయన్నారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా దళిత రక్షణ యాత్రలు చేపట్టి సమస్యలపై చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ యాత్రల్లో దళితులు, దళిత సంఘాల నాయకులు, ప్రజాస్వామ్య వాదులు, అభ్యుదయవాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ యాత్ర సన్నాహకంగా ఈ నెల 19, 20, 21 తేదీల్లో ఒంగోలులో కెవిపిఎస్ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఈ మహాసభలో కాకినాడ జిల్లా నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. 15 మందితో జిల్లా కమిటీ ఎన్నికయ్యింది. జిల్లా అధ్యక్షునిగా బి.సురేష్, కార్యదర్శిగా కె.సింహాచలం, ఉపాధ్యక్షులుగా కెఎస్.శ్రీనివాస్, జి.సత్యానందం, జిల్లా సహాయ కార్యదర్శులుగా కె.లోవరాజు, విప్పర్తి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులుగా పులపకూర గోపాలకష్ణ, ఎంజె.ఫ్రెడరిక్, ఏలేటి నానిబాబు, వి.చక్రధర్, ఎన్.రాజు, కన్నిడి వెంకటరమణ, గొల్లపల్లి చిన్ని, ఎం.శివశంకర్, కె.పద్మనాభం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎన్నికైన జిల్లా కమిటీతో ఆండ్ర మాల్యాద్రి

అధ్యక్షుడు సురేష్

కార్యదర్శి సింహాచలం

కాకినాడలో భానుడి ఉగ్రరూపం

45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

భానుడు భగ్గుమన్నాడు. ఆదివారం జిల్లాలోని అన్ని మండలాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 8 గంటల నుంచే మొదలైన ఎండ సాయంత్రం 5 గంటల వరకు అదేస్థాయిలో కొనసాగడంతో జనం ఉక్కపోతతో అల్లాడిపోయారు. పగటిపూట ఇళ్ల నుంచి బయటకు రావా లంటే జనం జంకుతున్నారు. ఎండల తీవ్రత మరికొన్ని రోజులపాటు కొన సాగనుందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. కాకినాడ జిల్లాలో శనివారం అత్యధికంగా కాకినాడ 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అత్యల్పంగా రౌతలపూడి 40.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కాకినాడ రూరల్ 43.6, పిఠాపురం 43.6, సామర్లకోట 42.5, పెద్దాపురం 43.3, గొల్లప్రోలు 43.7, సెంకవరం 41.2, ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాగల 24 గంటల్లో ఉష్ణోగ్రతలు మరింత తీవ్రం కానున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాకినాడ లో రద్దీగా ఉండే ప్రాంతాలన్నీ ఎండ దాటికి నిర్మానుష్యంగా మారాయి. ఒకపక్క ఎండ తాకిడి, ఉక్క పోత ఎదుర్కొంటున్న ప్రజలకు అధిక స్థాయిలో కరెంటు కోతలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కరెంటు కోతలతో ముఖ్యంగా చిన్నారులు, వద్ధులు అల్లాడిపోతున్నారు. వ్యాపారాలు ఉదయం 11 గంటలకే షాపులు మూసివేసి సాయంత్రం చల్లబడ్డాక షాపులు తెరుస్తున్నారు.

కాకినాడ మెయిన్ రోడ్డు

హాస్పిటల్ రోడ్డు

20 రోజుల పాటు పోలీస్ సెక్షన్ 30 అమలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పెద్దాపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఈ నెలాఖరు వరకు సెక్షన్ 30 అమలు చేస్తున్నారు. ఈ సమయంలో ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదని ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ, కోనసీమ జిల్లాల్లో ఈనెల 14వ తేదీ నుండి 28వ తేదీ వరకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర నేపథ్యంలో నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న వారాహి యాత్రలో ఉమ్మడి జిల్లాలో 8 నియోజకవర్గాల్లో యాత్ర సాగనుంది. ఐదు బహిరంగ సభలలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రసంగించనున్నారు.. ఇప్పటికే వారాహి యాత్ర ఏర్పాట్లు, యాత్ర సాగే రూట్‌లో తగిన ఏర్పాట్లపై జనసేన నేతలు దృష్టి పెట్టారు. పర్యటనను విజయవంతం చేస్తామని వారు స్పష్టం చేస్తున్నారు.

అడబాల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

వినియోగదారుల హక్కులపై నిరంతరం అవగాహన కల్పిస్తున్న అడబాల ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ కృషి అభినందనీయమని జిల్లా వినియోగదారుల ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యుడు న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై ఆదివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శ్రీనివాసరావు అడబాలకు జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరుగా వస్తువు కొన్నా లేదా ఆన్‌లైన్‌లో కొన్నా వాటిలో లోటుపాటులు ఉంటే నష్ట పరిహారం పొందవచ్చని అన్నారు. వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రజలకు అవగాహన కోసం న్యాయవాదులు, సమాజ సేవకులు ఒక ఉద్యమంగా ప్రచారం చేయాలని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థి దశలోనే వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై అవగాహన కోసం పాఠశాలలో వినియోగదారుల రక్షణ క్లబ్బులను విద్యార్థులచే ఏర్పాటు చేయనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, డాక్టర్ కుమార్ యాదవ్, రాజా తదితరులు పాల్గొన్నారు.

సేవాతత్పరుడు దొమ్మేటి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - తాళ్ళరేవు

ప్రజా నాయకుడు, మాజీ ఎంఎల్‌ఎ దొమ్మేటి వెంకటేశ్వర్లు సేవా తత్పరుడని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ మంత్రి మల్లాడి కష్ణారావు, పలువురు వక్తలు కొనియాడారు. తాళ్లరేవు నామన వెంకాయమ్మ జెడ్‌పి పాఠశాలలో ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ అధ్యక్షతన శనివారం దొమ్మేటి వెంకటేశ్వర్లు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభలో మంత్రి వేణుగోపాలకృష్ణ, పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు, ఎంపీ సుభాష్ చంద్రబోస్, ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ తదితరులు పాల్గొని దొమ్మేటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల మనిషిగా పోరాట యోధునిగా వెంకటేశ్వర్లు పని చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి భార్య సుబ్బలక్ష్మి, కుమార్తె స్నేహలత, జెడ్‌పిటిసిలు దొమ్మేటి సామ్యూల్ సాగర్, గుబ్బల తులసి కుమార్, నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, పితాని అన్నవరం, టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, కాశి లక్ష్మణస్వామి, వేగేశ్న భాస్కర రాజు, కాదా గోవింద్ కుమార్, పెట్ల సూర్యనారాయణ రాజు, నల్లి బ్రహ్మాజీ, పినపోతు కామేశ్వరరావు, పేర్ని ఆదినారాయణమూర్తి, రెడ్డి బాబు, కాలా సూరిబాబు, టి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మంత్రి వేణు తదితరులు

నేటి నుంచి నాటక పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి 15వ తేదీ వరకు జాతీయస్థాయి నాటక పోటీలను నిర్వహిస్తున్నారు. సోమవారం సాయంత్రం 5.30 గంటలకు దంటు కళాక్షేత్రంలో ముందుగా ఈ పోటీలకు సంబంధించి సభా కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు రైతే రాజు అనంతరం రెండో ప్రదర్శనగా నాన్నా నేను వచ్చేస్తా ఈ రెండు నాటకాలు నిర్వహిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

చెక్కు అందిస్తున్న మంత్రి బోస్

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-తాళ్ళరేవు

గ్రామానికి చెందిన కాలే వీర్రాజు తనయుడు చక్రవర్తికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ రూ.2 లక్షల చెక్కును ఆదివారం అందజేశారు. వీర్రాజు ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. దాని నిమిత్తం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంపీ సుభాష్ చంద్ర బోస్ చొరవతో రూ.2 లక్షలు మంజూరు చేయించారు. పేదల వైద్యం కోసం సిఎం వైఎస్.జగన్ పెద్ద పీట వేస్తున్నారని మంత్రి వేణు తెలిపారు. సహాయం మంజూరు చేయించినందుకు ఈ సందర్భంగా ఎంపీ బోస్‌కు చక్రవర్తి కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్ సంచుల వినియోగం నిషేధం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మరిడమ్మ ఆలయ పరిసరాల్లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు అందరూ సహకరించాలని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామ్మోహనరావు అన్నారు. ఆదివారం స్థానిక మరిడమ్మ ఆలయంలో ఆలయ పరిసరాల్లోని వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమ్మవారి జాతర సందర్భంగా పాటించవలసిన చర్యలపై ఆర్‌డిఒ జె. సీతారామారావు అధ్యక్షతన జరిగిన వివిధ శాఖల అధికారుల సమావేశంలో ప్లాస్టిక్ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని నిర్ణయించారన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని వ్యాపారస్తులు జ్యూట్, క్లాత్ బ్యాగ్‌లు మాత్రమే వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్యారీ బ్యాగుల నిషేధాన్ని పూర్తిగా అమలు చేయడంలో వ్యాపారస్తులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కెవిడి.ప్రసాదరావు, వ్యాపారులు పి.మధు, టి.రవి, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు నీడ కల్పించడమే లక్ష్యం

ప్రజాశక్తి-కాజులూరు

బడుగు బలహీన వర్గాలకు నీడ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని బిసి సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ అన్నారు. ఆదివారం కాజులూరు మండలం, శెలపాక గ్రామంలో నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద గొల్లపాలెం, శెలపాక, తనుకువాడ, మతుకుమిల్లి, బందనపూడి గ్రామాలకు చెందిన 436 మందికి ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ గొప్ప హృదయం ఉన్న ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద మహిళలకు రూ.10 లక్షల విలువ చేసే ఆస్తి చేతికి అందిందని పేర్కొన్నారు. పేదవాడిని సొంత ఇంటిలో ఉంచాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నారని వివరించారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 15 వేల మందికి సొంతింటి కలను సాకారం చేస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి అవినీతిరహితంగా, అత్యంత పారదర్శకంగా పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో వాలంటీర్లు చేసిన సేవ మరువలేనిదన్నారు. జబ్బు చేస్తే డబ్బు కోసం బాధపడాల్సిన అవసరం లేకుండా డాక్టర్ వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప చదువు ద్వారా ప్రపంచ మేధావిగా గుర్తింపు సాధించారని, అందుకే పేదల పిల్లలు బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో విద్యారంగంలో అనేక పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని వివరించారు. జగనన్న విద్యా కానుక, జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదల పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్యను దగ్గరకు చేర్చారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం ఎవరూ ఎక్కడికీ తిరగాల్సిన అవసరం లేకుండానే నేరుగా ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా పథకాల ఫలాలను అందిస్తున్నారని తెలిపారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు భూమిని మార్కెట్ ధరకు కొనుగోలు చేసి నవరత్నాలు- ప్రజలందరికీ ఇళ్ల పథకం కింద పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. నవరత్నాలు ప్రజలందరికీ ఇళ్ల లేఔట్లలో సరికొత్త ఊళ్లు సాక్షాత్కారం కానున్నాయని మంత్రి పేర్కొన్నారు. అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి వేణుగోపాల కష్ణ అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మాతా భారతి, జెడ్‌పిటిసి సభ్యుడు వనుం వెంకట సుబ్బారావు, తహశీల్దారు బి.సాయి సత్యనారాయణ, శలపాక గొల్లపాలెం, తణుకువాడ గ్రామ సర్పంచులు పోతుల గనిరాజు, పోతురాజు మౌనిక, నరాల సుబ్బరాజు మండల బిసి సెల్ కన్వీనర్ గుబ్బల యేసు రాజు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఇటీవల మరణించిన తాళ్ళరేవు మాజీ ఎంఎల్‌ఎ దొమ్మేటి వెంకటేశ్వర్లుకు మంత్రి, ప్రజాప్రతినిధులు ఘన నివాళి అర్పించారు.

పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి వేణుగోపాల కృష్ణ

ఉత్సాహంగా యూత్ క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి -కరప

వేళంగి గ్రాడ్యుయేట్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా కొనసాగుతోంది. ఆదివారం నిర్వహించిన మొదటి మ్యాచ్ వాకాడ, పటవల టీముల మధ్య జరగ్గా పటవల టీమ్ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పటవల టీమ్ నిర్ణీత 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 74 పరుగులు చేసింది. అనంతరం వాకాడ టీమ్ 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసి ఓటమి చెందినది.

అవార్డులు అందుకుంటున్న విజేతలు

కార్టూ'నిజం'

వేసవి శిబిరాల ముగింపు

వేసవిలో విద్యార్థులకు పలుచోట్ల నిర్వహించిన శిబిరాలు ఆదివారం ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిశాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

పెద్దాపురం వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చిన్ననాటి నుంచి సామాజిక అంశాలపై అవగాహన పెరుగుతుందని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోస్యుల కష్ణబాబు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత చదువుతో పాటు మానవతా విలువలను పెంపొందించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం బిజె.రవీంద్ర, నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం శ్రీదేవి, గాంధీ మున్సిపల్ స్కూల్ హెచ్‌ఎం శివ జ్యోతి, వినియోగదారుల పోరం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి, సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ, ఉపాధ్యాయిని వాడపల్లి విమలారాణి మాట్లాడారు. వివిధ పోటీల్లో విజేతలైన భవ్య,దుర్గా సాయి,జోష్య, సత్య తులసి, పద్మ, కావ్య, ఆరుద్ర ప్రియా, హర్షవర్ధన్, రాజేశ్వరి, శ్రావ్య, శ్రీదేవి, దివ్య తేజ, నవీన్, యశ్వంత్, సాయి దుర్గ, ఎం.లక్ష్మి, మాధురిశ్రీ, సాయికుమార్ తదితరులకు బహుమతులు అందజేశారు. ఈ సభలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య,పాఠకులు పాల్గొన్నారు. **తునిలో** వేసవి శిక్షణా శిబిరాల ముగింపు సందర్భంగా శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ గ్రంథాలయంలో మే 8వ తేదీ నుంచి జూన్ 11 వరకూ విద్యార్థుల కోసం వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాల్లో పిల్లలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మాస్టర్ కె.నాగభూషణం, జగన్నాథం మాస్టారు, గ్రంథాలయాధికారి జి.రంగనాథరావు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** గ్రంథాలయంలో వేసవిజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా ఉప్పాడ సర్పంచ్ ఉమ్మిడి మేరీ జాను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ కార్యదర్శి ఎన్.శ్రీనివాస్, గ్రంథాలయ అధికారి టి.నళిని పాల్గొన్నారు **ఏలేశ్వరం** గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేతలు అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు, సుంకర రాంబాబు, యుటిఫ్ నాయకులు ఎండి ఇబ్రహీం ఖాన్, తూమురౌతు శ్రీనివాసరావు, గ్రంథాలయ పాలకులు కవికొండ సత్యనారాయణ విజేతలకు బహుమతులు అందజేశారు. **పెదపూడి** గ్రంథాలయాల నుంచి నెల రోజులుగా విద్యార్థులు వివిధ విభాగాల్లో వేసవి విజ్ఞాన శిక్షణ పూర్తి చేయడం అభినందనీయమని ప్రముఖ న్యాయవాది తిప్పాన జనార్దన్ స్వామి అన్నారు. గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమంలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వర్ధన్, సామాజిక ఆరోగ్యకేంద్రం అభివద్ధి కమిటీ మెంబర్ కోరా వీర్రాజు చౌదరి తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రముఖ గణిత అవధాని తోటకూర సాయి రామకష్ణ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి బందిల రత్నమణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు.

తునిలో ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

సమాజ సేవకు అత్యున్నత వేదిక లయన్స్ క్లబ్

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సమాజ సేవలో అత్యంత ప్రతిష్టాత్మకమైన వేదిక లయన్స్ క్లబ్ అని విజన్ అధ్యక్షురాలు ఎం.ప్రసూన పేర్కొన్నారు. రమణయ్యపేటలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో ఆదివారం మదీర్ఘకాలిక రోగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థ లయన్స్ క్లబ్ అన్నారు. తమ క్లబ్ నిరంతరం సమాజానికి మేలు చేసే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అటువంటి సంస్థకు అధ్యక్షురాలిగా సేవ చేసే అవకాశం లభించినందున సద్వినియోగం చేసుకుంటానని ప్రసూన అన్నారు. న్యాయవాది శ్రీలక్ష్మి మాట్లాడుతూ సమాజ సేవలో మహిళలు చురుకుగా పాల్గొనడం హర్షణీయమని అన్నారు. ఇంట్లో బాధ్యత నిర్వహిస్తూనే సమాజ సేవ చేయడం ఆదర్శనీమఅన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి లక్ష్మి, కె.సూర్యకళ, న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు, డాక్టర్ కుమార్ యాదవ్, అడబాల రత్నప్రసాద్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యాన్‌ను బస్సు ఢీకొని ఒకరు మృతి
ఏడుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గండేపల్లి

మురారి గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. జున్నూరుపాలెం, పాడేరు మండలం భీమవరం చెందిన వారు తలుపులమ్మ లోవ గుడికి వెళ్లేందుకు వ్యాన్‌లో వెళుతున్నారు. మురారి గ్రామం టీ టైం వద్ద ఆగి ఉండగా హైదరాబాదు నుండి విశాఖపట్నం వైపు వెళ్లే టూరిస్ట్ బస్సు అతి వేగంతో పక్కనే ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొని పొలాల్లోకి దూసుకెళ్లింది. దీంతో కుక్కల ఉమా సత్య సాయి (24) మృతిచెందగా మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరందరూ ఒకే కుటుంబ సభ్యులుగా గుర్తించారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ గణేష్ కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణం

ప్రజాశక్తి-గోకవరం

కామరాజుపేటలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కామరాజుపేట గ్రామానికి చెందిన బలిరెడ్డి వెంకటరమణ (35)ను ఆదివారం ఉదయం ఎల్లం చెరువు దగ్గరలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో7 అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. గోకవరం ఎఎస్ఐ రాంబాబు నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

పేకాడుతున్న ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని యల్లమల్లి గ్రామంలో పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ వై.గణేష్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.17,900 నగదు, 52 పేక ముక్కలను సీజ్ చేశారు.

100 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

బెల్లపు ఊట ధ్వంసం

కాండ్రకోటలో ఆదివారం ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో జరిపిన దాడుల్లో 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ తెలిపారు. అనంతరం మర్లావ గ్రామంలో నిర్వహించిన పరివర్తన కార్యక్రమంలో సారా అనర్థాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

కొమరగిరి పంచాయతీ పరిధిలో పంట కాలువలో గుర్తుతెలియని మృతదేహాన్ని ఆదివారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతి చెందిన వ్యక్తికి సుమారు 60 సంవత్సరాల పైబడి ఉంటాయని, తెల్ల చొక్కా, గళ్ల లుంగీతో ఉన్నట్టు తెలిపారు.

'అట్టడుగుల వర్గాల కోసమే జనసేన'

ప్రజాశక్తి-గండేపల్లి

అట్టడుగుల వర్గాల కోసమే నిరంతరం జనసైనికులు శ్రమిస్తున్నారని పజనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కోన తాతారావు, వద్రాణం మార్కండేయ బాబు అన్నారు. పాటంశెట్టి సూర్యచంద్ర ఆధ్వర్యాన ఉప్పలపాడులోని తమటం నాగేంద్ర గహంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలోద వారు మాట్లాడారు. జనసేన పార్టీ ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు సభలు నిర్వహిస్తుంటే, సిఎం వైఎస్.జగన్ సెక్షన్ 30 అమలులో పెట్టడం సరికాదని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు జరక్కుండా పెట్టే సెక్షన్లు ప్రజల కోసం మమేకమై తిరుగుతున్న జనసేన పార్టీ గురించి పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 14న కత్తిపూడి బహిరంగ సభ యథావిధిగా నిర్వహిస్తామని, దానికి నియోజకవర్గంలో ఉన్న మండలాల నుండి అధిక సంఖ్యలో జనసైనికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోన శివ, మణిరత్నం, మర్రి శ్రీరామకష్ణ, సూరంపాలెం బాలు, రామకుర్తి నరసింహ, యరమల్ల రాజు, కామరాజు, నల్లల శివ, అంకం ఓమ్ కష్ణ, అంకం సూరిబాబు, తిరణాల శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ఎన్ని అడ్డంకులు కల్పించినా వారాహి యాత్రను అడ్డుకోలేరు

ప్రజాశక్తి - పెద్దాపురం

జనసేన నేత తలపెట్టిన వారాహి యాత్రను అడ్డుకోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తుందని,వారాహి యాత్రను ఎవరు అడ్డుకోలేరని జనసేన పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పో తుల మహేష్ అన్నారు.ఆదివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ భవనంలో వారాహి యాత్ర పోస్టర్ ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ యాత్రను అడ్డుకునేందుకు సెక్షన్ 30 అమలులోకి తేవటం అన్యాయమన్నారు.జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మల రామస్వామి (బాబు)మాట్లాడుతూ ఈ వారాహి యాత్రను విజయవంతం చేసేందుకు జనసేన నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు పిట్టా జానకి రామయ్య,సుంకర కష్ణవేణి,కటారి శ్రీను,పెంకె వెంకటలక్ష్మి,ఒబ్బిలి శెట్టి గున్ని,పొలమరశెట్టి సత్తిబాబు,తుమ్మల ప్రసాద్,నాగబాబు,దొమ్మేటి వాసు,నామ సతీష్ తదితరులు పాల్గొన్నారు

పేదల సంక్షేమమే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి-మండపేట

పేదల సంక్షేమమే వైసిపి ప్రభుత్వధ్యేయమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండపేటలో ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త నేమాని కృష్ణరాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి నేత మేకా శ్రీనివాస్ తో పాటు నియోజకవర్గంలో టిడిపి, జనసేనల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంఎల్‌సి తోట సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక సూర్య ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులమత వర్గాలు రాజకీయాలకు అతీతంగా సిఎం జగన్ సాగిస్తున్న సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారన్నారు.

ఖరీఫ్ సాగుకు అందుబాటులో ఎరువులు

ప్రజాశక్తి- రాజమ హేంద్రవరం ప్రతినిధి

జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు



ఖరీఫ్ సాగుకు జిల్లా రైతాంగం సిద్ధమవుతున్న విషయం విదితమే. జిల్లావ్యాప్తంగా 2.99,348 ఎకరాల రైతులు వివిధ వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. అత్యధికంగా వరి సాగు జరుగుతోంది. మినుము, చెరకు, మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, కంది, పత్తి, పసుపు వంటి పంటలను ఖరీఫ్ సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు కావల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచినట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు సాగుకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జూన్ 1వ తేదీ నుంచే కాల్వలకు నీరు విడుదల చేసింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాధవరావు పలు వివరాలు వెల్లడించారు.

జిల్లాలో సాగువిస్తీర్ణం ఎంత.. ఎంత విస్తీర్ణంలో నార్లు వేశారు..

జిల్లావ్యాప్తంగా ఖరీఫ్‌లో వరి సాధారణ సాగు విస్తీర్ణం 78,769 హెక్టార్లుకు గాను మొత్తం 3,729 హెక్టార్లలో నార్లు వేశారు. ప్రధానంగా కొవ్వూరు, చాగల్లు మండలాల్లో 30 శాతం ఆయకట్టులో నారుమళ్లు పూర్తి చేశారు. నిడదవోలులో 20 శాతం, తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్ట, పెద్దేవం, మలకపల్లి, రావూరుపాడు గ్రామాల్లో 10 శాతం ఆయకట్టులో నారుమళ్లు పూర్తయ్యాయి. గోదావరి పశ్చిమ డెల్టా కాలువకు నీరు విడుదల చేయడంతో ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు మండలాల్లోనూ నారుమళ్లు పోసేందుకు రైతులు దమ్ములు చేస్తున్నారు. రాజానగరం, బిక్కవోలు, సీతానగరం మండలాల్లో కూడా నారుమళ్లు ప్రారంభమయ్యాయి. గోకవరం తదితర మెట్ట ప్రాంత మండలాల్లో దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. వర్షాలు పడి కాస్త వాతావరణం చల్లబడిన తర్వాతే నారుమళు పోస్తారు.

ఎరువులు, విత్తనాలు జిల్లాలో ఎంత నిల్వలు ఉన్నాయి..?

అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అధికారులు ఇప్పటికే రైతు భరోసా కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాము. ఖరీఫ్‌లో వెయ్యి క్వింటాళ్ల విత్తనాలను ఎపి సీడ్స్ ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించారు. దీనిలో ఇప్పటికే 400 క్వింటాళ్ల విత్తనాలను ఆర్‌బికెలోల సిద్ధంగా ఉంచారు. అన్ని రకాల ఎరువులు కలిపి 13,500 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచాము. జిల్లాలో అన్ని రకాలూ కలిపి 82 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని అంచనా వేశారు. రైతుల అవసరాలకు తగ్గట్లుగా దశల వారీగా నిల్వలు ఉంచనున్నాము.

మెట్టలో సాగునీటి సరఫరాకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు.

జిల్లాలో అత్యధిక సాగుభూమి మెట్ట ప్రాంతంలోనే ఉంది. సుమారు 60 శాతం (1,77,927 ఎకరాలు) బోర్లపై, 18 శాతం గోదావరి డెల్టాలో, 11 శాతం చెరువుల కింద, మరో 11 శాతం ఎత్తిపోతల పథకాల పరిధిలో సాగు చేస్తున్నారు. జిల్లాలో 22,543 హెక్టార్లు మాత్రమే వర్షాధారంగా సాగవుతోంది. జిల్లావ్యాప్తంగా 15 ఎత్తిపోతల పథకాలున్నాయి. బోర్లు ఉన్న ఆయకట్టులో కూడా కొంతమేర ఈ పథకాల ద్వారా సాగునీరు అందుతోంది. దీంతో సాగునీటి సమస్య తలెత్తే పరిస్థితి లేదు. గోదావరిలోనూ పుష్కలంగా జలాలుండటంతో డెల్టాలో సాగునీటికి ఇబ్బంది లేదు. పశ్చిమ డెల్టా కాలువలపై ఆధారపడి 54,600 ఎకరాలు సాగు చేస్తున్నారు. పెరవలి, రాజమహేంద్రవరం రూరల్, కడియంలో పాక్షికంగా కొన్ని గ్రామాలు గోదావరి డెల్టా పరిధిలో ఉన్నాయి. ధవళేశ్వరం ఆనకట్టకు చేరువలోనే ఉండడంతో ఈ మండలాల్లో నీటి ఎద్దడి సమస్యే ఉం డదు. మెట్ట ప్రాంతంలో చెరువుల ద్వారా 33,227 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

నారుమళ్లు వేసుకుందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

మెట్టలో నారుమడి పోసుకుంటే 25 నుంచి 30 రోజులు పడుతుంది. ఎకరానికి 25 కిలోల విత్తనాలు సరిపోతాయి. నారుమడిలో సేంద్రియ ఎరువు చేసుకోవడం మంచిది. విత్తనాలు వేసే సమయంలో యూరియా రెండు కిలోలు, సూపర్ స్పేట్ 6,250 కిలోలు, పొటాషియం 1.7 కిలోల చొప్పున వేసుకోవాలి. 12 రోజుల తర్వాత యూరియా వేసుకుంటే సరిపోతుంది. భూమిలో, జింకు లోపం ఉంటే విత్తనం వేసిన పది రోజుల తర్వాత వారం వ్యవధిలో రెండుసార్లు లీటరు. నీటిలో 2 గ్రాముల జింకు సల్ఫేట్ కలిపి పిచికారీ చేసుకోవాలి. ఇప్పటికే రైతులు ముమ్మరంగా నారుమళ్లు పోస్తున్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రపంచ పర్యావరణ దినోత్సవం ముగింపు

ప్రజాశక్తి-కాకినాడ

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవ వారోత్సవాలు 7వ రోజు ఆదివారం ముగిశాయి. కాకినాడ యుటిఎఫ్ హోమ్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిని ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణం- జన విజ్ఞాన వేదిక దక్కోణం అనే అంశంపై రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డాక్టర్ చల్లా రవి కుమార్ మాట్లాడారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఘంటసాల చైతన్య వేదిక, జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం ప్రకటించి బ్యానర్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళి, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్ కెవివి.సత్యనారాయణ, యూత్ కమిటీ కన్వీనర్ టి.సురేష్, కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షుడు వి.సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు జిఎస్‌హెచ్‌పి.వర్మ, పి.రామచంద్రారెడ్డి, వుద్దండి గుణ, వెంకటేశ్వరరావు, వై.నానిబాబు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న రవికుమార్

ఎఫ్‌కె.పాలెంలో 4న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-పిఠాపురం

ఈ నెల 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కొత్త సచివాలయం భవనం వద్ద నిర్వహించే రక్తదాన శిబిరంలో అందరూ పాల్గొని రక్త దానం చేయాలని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు రవికుమార్, ఎఫ్‌కె.పాలెం గ్రామ సర్పంచ్ ముమ్మిడి మహాలక్ష్మి శేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఎఫ్.కె.పాలెంలో శేఖర్ అధ్యక్షతన రక్తదానంపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ చేయూత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. మీరు ఇచ్చే రక్తం మరో ముగ్గురి ప్రాణాలను నిలుపుతుందని వివరించారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. ఈ సదస్సులో వెంపటాపు వెంకటేష్, ముమ్మిడి మణి, పెదిరెడ్ల చిట్టి, అనసూరి గోపి, లక్ష్మణ్, ముమ్మిడి శ్రీను, నరేంద్ర, రంగనాథం సతీష్, అడబాల కపానందం, స్వామి గణేష్, శివ శంకర్, కుక్కుటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ట్రోఫీతో విజేత కెవిఆర్ జట్టు

క్రికెట్ టోర్నీలో కెవిఆర్ జట్టు విజయం

ప్రజాశక్తి-యానాం

స్థానిక మెట్టకూరు ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో యానాం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2023 సియాచెం ట్రోఫీ, క్యాప్ టి-12 క్రికెట్ టోర్నమెంట్ రెండు ట్రోఫీలను కనకాలపేట కెవిఆర్ జట్టు సొంతం చేసుకుంది. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన క్యాప్ టి-12 టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఫైనల్ మ్యాచ్లో మొదటిగా ఆడిన కెవిఆర్ కనకాలపేట జట్టు 12 ఓవర్లకి 97 పరుగులు చేయగా, తర్వాత బ్యాటింగ్ చేసిన అగ్ని లయన్స్ 76 పరుగులు చేసి రన్నర్ గా నిలిచింది.

ఈ మ్యాచ్‌లో కెవిఆర్ జట్టు ఘన విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంది. సియాచెం ట్రోఫీలో ద్వితీయ స్థానంలో రామ యూత్-ఎ, తతీయ స్థానంలో ఆర్‌వైసి జట్లు నిలిచాయి. విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎస్‌క్మి నూకరాజు, పిడబ్ల్యుడి ఎఇ నాగరాజు, ఐఆర్‌బి ఎస్ఐ అశోక్ విన్నర్, రన్నర్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పంతగడ సుమన్ బాబు, రమేష్, సుబ్బారావు, ఏరుబండి సత్యం, చిట్టి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ గొల్లపల్లి అభినందన

యానాం డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్లో సీయాచెమ్-2023, క్యాప్ టి-12 సూపర్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీలను గెలుచుకున్న కనకాల పేట కెవిఆర్ జట్టును ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అభినందించారు.రెండు ట్రోఫీలు గెలుచుకున్న సందర్భంగా తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే అశోకుని కె.వి.ఆర్ టీం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ క్రీడాకారుల అభ్యున్నతి కోసం తాను ఎప్పుడు సహాయ సహకారాలు చేసేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు.

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ అశోక్

చికిత్స పొందుతున్న వారికి పరామర్శ

తాళ్లరేవు బైపాస్ లో గత నెల 14న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెంకట్ నగర్‌కు చెందిన చింతపల్లి మంగాయమ్మను ఆదివారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరామర్శించారు. ఈ మేరకు ఆమె ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీశారు. అనంతరం అదే ఆసుపత్రిలో స్టంట్ వేయించుకున్న కనకాల పేటకు చెందిన అరదాడి అచ్చమ్మను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

మురుగునీటితోనే నారుమళ్లు

సాగునీరు అందక రైతులు ఇక్కట్లు

ప్రజాశక్తి-మండపేట

ముందస్తు వ్యవసాయ పనులలో భాగంగా ప్రభుత్వం ఇటీవల కాలువల ద్వారా సాగు నీరు విడుదల చేసినప్పటికి నేటికి పిల్లకాలువలు, పంట బోదులకు సాగునీరు అందకపోవడంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడంలేదు. నారుమళ్లు వేసే సమయం దాటి పోతున్న తరుణంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. తాపేశ్వరం లాకుల చెంతనే ఉన్న రామచంద్రుడు కాలువ కింద గొల్లపుంత, బూరిగపుంతలలో సుమారుగా 200 ఎకరాలను రైతులు వరి సాగు చేస్తున్నారు. సాగు నీరు అందకపోవడంతో డ్రెయిన్ నీటితోనే నారుమళ్లు వేసుకుంటున్నామని రైతులు చెబుతున్నారు. గత రబీ సీజన్‌లోను సాగునీరు అందక ఇబ్బందులు పడ్డామని రైతులు చెబుతున్నారు.

కాలువల పూడికే కారణం

ప్రధానంగా చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో కాలువలు పూడికపోవడమే సాగు నీరు పారకపోవడానికి ప్రధాన కారణమని రైతులు అంటున్నారు. తొలకరి, దాళ్వా రెండు పంటలకు నిరంతరాయంగా సాగు నీరు అందించేందుకుగాను ప్రతి ఏడాది నీటి ప్రవాహనికి ఆటంకం లేకుండా కాలువలలో పేరుకుపోయిన బీడు, చెత్త తొలగింపుకు ప్రభుత్వం నిధులను కేటాయిస్తుంది. అయితే నేటికీ కాలువలకు సాగునీరు అందకపోవడం పూడికతీత పనులు జరగని నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి సాగునీరు అందించి వ్యవసాయ పనులకు సహకరించాలని ఈ ప్రాంత రైతులు కోరుచున్నారు.

డ్రైన్ నీటితో వేసిన ఆకుమని

డ్రెయిన్ నీరే దిక్కు

డ్రెయిన్ చెంతనే ఉన్న రైతులు మురుగునీటితోనే నారుమళ్ల వేసుకుంటున్నారు.ఈ నీటి కారణంగా దురదలు, అంటువ్యాధులు వస్తున్నాయని పొలం పనులకు కూలీలు రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యర్థాల తొలగింపునకు ప్రతిపాదనలు

ఈ విషయంపై ఇరిగేషన్‌శాఖ జెఇ నాగరాజును వివరణకోరగా కాలువలో గుర్రపు డెక్క తదితర వ్యర్థాల తొలగింపు కోసం ప్రతిపాదలను సిద్ధం చేశామన్నారు.

సాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలి

కాలువల ద్వారా సాగునీరు రాకపోవడంతో నారుమల్లు పదును దాటుతుండడంతో మురుగునీరుతోనే నారుమళ్లు వేస్తున్నాము. డ్రెయిన్ నీటితో దురదలు, దద్దుర్లు, చర్మ వ్యాధులు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని పొలాలకు సాగునీరు అందించాలి.

-గనిశెట్టి గోవిందు, కౌలు రైతు, మండపేట

CHANGE OF NAME

I, MANOJAVA DATTATREYA SARMA KUCHI (Old Name) S/o. Kuchi Krishna Prasad, H.No 8-4-12, Machiraju Street, Annabattula lane, Amalapuram, Dr.Br.Ambedkar Konaseema District, Andhra Pradesh-533201, Here by declare that I have changed my name as **MANOJ SHARMA KUCHI (New Name)** for all future purposes.

దస్తావేజులు పోయినవి

నా భార్య అయిన వ్యాసం (లేటు) కనకరత్నంకు చెందిన ది. 11-01-1993, ద.నెం.57/1993 మరియు 58/1993 ర్లు గల రెండు రిజిస్టర్డు క్రయ దస్తావేజులు ది.28-05-2023 సంIIరం తేదీన పిఠాపురం మా ఇంటి నుండి రామా టాకీస్ సెంటర్‌లో జిరాక్సు సెంటర్‌కు జిరాక్సు తీసుకొను నిమిత్తం పై తెలిపిన రెండు ఒరిజినల్ దస్తావేజులను కవరులో పెట్టుకొని వెళ్ళుచుండగా జిరాక్సు సెంటర్ దగ్గరకు వచ్చి చూసుకొనుసరికి దారిలో ఎక్కడో పడిపోయినవి. చుట్టు ప్రక్కలా ఎంత వెదికినను కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

ఎస్.ఎ. మొహిద్దీన్
తండ్రి: మస్తాన్ ఆలీ, డో.నెం.4-3-101/15 రు, వీవర్స్‌కాలనీ, లయన్స్‌క్లబ్ కళ్యాణ మండపం దగ్గర పిఠాపురం. సెల్: 93470 26453

టిడిపి నేత, మాజీ ఎంపిపి రమేష్ మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

కాండ్రకోట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, మాజీ ఎంపిపి గుడాల రమేష్ ఆదివారం మతి చెందారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో పది రోజులుగా కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మతి చెందారు. 2014 నుంచి 2019 వరకు పెద్దాపురం ఎంపిపిగా ఆయన సేవలందించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ వార్త తెలిసిన వెంటనే పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆదివారం కాండ్రకోట వెళ్లి ఆయన స్వగహం వద్ద భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, టిడిపి నాయకులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు, మొయిళ్ల కష్ణమూర్తి, ఎలిశెట్టి నాని, నూనె రామారావు, కందుల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు?

ప్రాథమిక దశలోనే మలేరియాను గుర్తించడం మేలు

ప్రజాశక్తి-కాకినాడరూరల్

మాట్లాడుతున్న డాక్టర్ కుమార్ యాదవ్

దోమ కాటు ద్వారా సోకే మలేరియాను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చని డాక్టర్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆడ అనాలసిస్ దోమ కుట్టినప్పుడు దాని శరీరంలోని ప్లాస్మోడియం సూక్ష్మజీవులు కాలేయంలో వృద్ధి చెంది ఎర్ర రక్తకణాలను దెబ్బతీస్తాయని అన్నారు. చలి, జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, చాతిలో నొప్పి, దగ్గు, చెమటలు, వాంతులు, విరేచనాలు ,నీరసంగా ఉండటం ,ఆయాసం మలేరియా లక్షణాలని అన్నారు. దీని నివారణకు గాను ఇంటి పరిసరాల్లో దోమలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. దోమతెరలు వినియోగించాలని డాక్టర్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

బోట్‌క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు :: అమలాపురం
O.S.No. 24/2022

బిట్వీన్:
ఈరెళ్ళ సరస్వతి వగైరాలు ...వాదులు
అండ్
కుంచె నాగమణి @ మంగయమ్మ వగైరాలు ...ప్రతివాదులు

పేపరు ప్రకటన

4వ ప్రతివాది: గూడపాటి విజయ శేఖర్, తండ్రి: నరశింహమూర్తి, హిందువు, కూలీ, ర్యాలి గ్రామము, ఆత్రేయపురం మండలం, డాIIబి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు దావాలో ఓ.ఎస్.నెం. 24/2022లో 4వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 4వ ప్రతివాది అయిన మీకు పేపరు ప్రకటన వేయమని ఆర్డరు పాస్ చేసియున్నారు. వాయిదా **ది.16-06-2023వ తేదీన వాయిదా అయి ఉన్నది. 4వ ప్రతివాది అయిన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు నందు హాజరు కావలెను.** లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా : 16-06-2023
సమయం : 10:30 నిIIలకు

శ్రీ కె.మల్లపరాజు
శ్రీ కె.ఎస్.శ్రీరామ్
అడ్వకేట్స్, అమలాపురం.

'గౌతమీ తీరం' కథా సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడలోని శాస్త్రి కళాపీఠంలో ఆదివారం సాహితీస్రవంతి ఆధ్వర్యాన పెనుమాక రత్నాకర్ రచించిన గౌతమీతీరం కథా సంపుటిని ఆవిష్కరించారుర. నగర అధ్యక్షుడు మార్ని జానకిరామ్‌చ, డాక్టర్ జోస్యుల కష్ణబాబు ఆధ్వర్యాన నిర్వహించిన సభలో డాక్టర్ కాళ్లకూరి శైలజ, రత్నాజయ్ వక్తలుగా పాల్గొన్నారు. తొలుత మార్ని జానకిరామ్ మాట్లాడుతూ గౌతమీతీరం కథాసంపుటిలోని కథలన్నీ గోదావరి నది చుట్టూ అల్లుకొన్న బతుకు చిత్రాలని చెప్పారు. కష్ణబాబు మాట్లాడుతూ చక్కటి శైలి, కథనంతో పాఠకుల మనసు గెలిచిన రచయిత రత్నాకర్ భవిష్యత్తులో గొప్ప కథకునిగా స్థానం సంపాదిస్తారన్నారు. కాళ్ళకూరి శైలజ మాట్లాడుతూ కథాంశంగా ఎన్నుకొన్న వస్తువు పట్ల సమగ్ర సమాచారం కలిగిన రచయిత కథను ఆసక్తిగా మలిచి, పాఠకులను రంజింప చేయుటలో కృతకత్యులయ్యారని పేర్కొన్నారు. రత్నాజయ్ మాట్లాడుతూ రచయిత తనపై పడిన ఇతర రచయితల ప్రభావాన్ని తొలగించుకుని తనదైన ముద్రతో తెలుగు కథా సాహిత్యంలో తన చేవ్రాలును లిఖించుకోవాలని కోరారు.

పాల్గొన్న ప్రముఖులు

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P.No. 172/2019

బిట్వీన్:
కోట మణి కుమారి, భర్త: పుల్లారావు, వII 32 సంIIలు, గృహిణి, పసుపల్లి గ్రామం, అంబాజీపేట మండలం, డాIIబి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...వాది
అండ్
కోట పుల్లారావు, తండ్రి: సత్యనారాయణ, వII 42 సంIIలు, ఇంజనీర్, డో.నెం. 11-81, కోటవారి పేట, పుల్లేటికుర్రు, అంబాజీపట మండలం, డాIIబి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు కేసులో వాది Decree Set Aside చేయమని పిటీషన్లు ఐ.ఎ.నెం. 623/2022, ఐ.ఎ.నెం. 624/2022 దాఖలు చేసినారు. కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం ప్రతివాదికి నోటీసు జారీ చేసిననూ అవి అమలు కానందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం ఐ.ఎ.నెం. 623/2022, ఐ.ఎ.నెం. 624/2022 పిటీషన్లు ది.30-06-2023 తేదీన శ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో విచారణకు ఉన్నది. అందువలన రెస్పాండెంటు **ది.30-06-2023 తేదీన ఉదయం గంII 10:30 నిIIలకు అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరు అయ్యి అభ్యంతరములు తెలియపరచుకోవచ్చును.** లేనిచో పై పిటీషన్లు మీ పరోక్షమున తీర్మానించబడును.

పెయ్యల సత్యనారాయణ
అమలాపురం, 05-6-23. అడ్వకేట్, అమలాపురం. సెల్: 99514 50225